# ఎరువుల దుకాణాల తనిఖీ



రామారెడ్డి ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని పెస్టిసైడ్ షాపులలో శనివారం జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, పలు ఎరువులు, మందుల విక్రయ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా నాణ్యమైన మందులు మాత్రమే రైతులకు ఇవ్వాలని సూచించారు. బిల్లులు లేకుండ మందులు ఇవ్వకూడదని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో ఏఈఓ రాకేష్ , ఆయా షాపుల డీలర్లు పాల్గొన్నారు.




ఆదివారం। 3। జూలై। 2025 పేజీలు 5



# అర్హులందరికీ రేషన్‌కార్డులు

## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

కామారెడ్డి టౌన్ ఆగస్టు 2. (ప్రజాజ్యోతి) దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీ, గోసంగి వాడ కాలనీలలో నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత ప్రభుత్వా లు 15 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డులు అందించడం లో విఫలమయ్యారని అన్నారు. ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా చేసుకొని నూతన రేషన్ కార్డ్ లు మంజూరు చేసి పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రేషన్ కార్డు లు పొందినవారికి ఆరోగ్యశ్రీ తో పాటు, ప్రభుత్వం కల్పించే అన్ని పథకాలలో అర్హులని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు లో మహిళల పేరిటనే మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముందస్తుగా సన్న బియ్యం కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఎక్కడలేని విధంగా ఆరు గ్యారెంటీలు ప్రవేశపెట్టి అమలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, 10 లక్షల ఇన్సూరెన్స్ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. మహిళలు 18 సంవత్సరాలకే డ్వాక్రా గ్రూపులో సభ్యురాలుగా కొనసాగవచ్చు అని, నూతన గ్రూప్ లు ఏర్పాటు చేసుకొని సభ్యులుగా చేరి సంఘాల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది రూపాయలను ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా మహిళలు, వారి కుటుంబాలు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ఎకో టూరిజం అభివృద్ధికి రూ.9.98 కోట్లు

## కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 2. (ప్రజాజ్యోతి) శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ టూరిజం కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి స్వదేశ్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా నిజాంసాగర్ జలాశయం వద్ద ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం 9 కోట్ల 98 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నిజాంసాగర్ జలాశయం వద్ద ఇప్పటికే 12 ఎకరాల 30 గంటల భూమిని ఎకో టూరిజం అభివృద్ధికి సేకరించడం జరిగిందని గుర్తించిన ఆ స్థలంలో వెంటనే భూమి చదును, పిచ్చి మొక్కల తొలగింపు పనులు త్వరగా పూర్తి చేసి ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా డీలక్స్ రూమ్ లు, సూట్ రూమ్ లు, స్పా మరియు యోగా సెంటర్, రెస్టారెంట్, డార్మెటరీ, మెయిన్ ఎంట్రెన్స్ ఆర్చ్, థీమ్ గార్డెన్ మరియు చిన్న పిల్లల ప్లే ఏరియాల నిర్మాణాల కోసం శంకుస్థాపనకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టూరిజం కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డిఈ విద్యాసాగర్, ఏఈ సోహెల్, జిల్లా టూరిజం అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

# గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వవద్దు

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల క్యాసంపల్లి ఆయుష్మన్ ఆరోగ్య కేంద్రన్ని (ఉప ఆరోగ్య కేంద్రాన్ని) ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఆయుష్మన్ ఆరోగ్య కేంద్రలో (ఉప ఆరోగ్య కేంద్రాన్ని) అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు. రక్త పరీక్షల గదిని పరిశీలించి అవసరమైన వారికి ప్రాథమికంగా వైద్య పరీక్షలు కచ్చితంగా చేయాలని అన్నారు. అదేవిధంగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి వర్షాకాలంలో అధికంగా ఉపయోగపడే జ్వరం, విరేచనాలు, దగ్గు,జలుబు తదితర వ్యాధుల మందులను ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, కాలం చెల్లిన మందులను ఉపయోగించరాదని ఆదేశించారు. వ్యాక్సినేషన్ గదిని పరిశీలించి గర్భిణీలకు, చిన్నారులకు నిర్ణీత సమయాలలో వ్యాక్సినేషన్ వేయాలని సూచించారు. రోజు ఎంతమంది అవుట్ పేషంట్లు ఈ ఆస్పత్రికి వస్తున్నారని అడిగి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినారు.. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుచున్నటువంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి చెందడం జరిగింది..విధుల పట్ల అలసత్వం గానీ అశ్రద్ధ వహించినటువంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన వాన నీటి ఇంకుడు గుంతను పరిశీలించారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఇంచార్జి పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్, దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జోహా ముజీబి, క్యాసంపల్లి ఉప ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మీనాక్షి దేవి ఉన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



## కంచు మహల్ అడవిలో

# చిరుత సంచారం

### భయాందోళనలో గ్రామస్తులు

గాంధారి ఆగష్టు 2 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని సీతాయిపల్లి, కంచుమల్ అడవి రహదారిపై చిరుత కనిపించిందని స్థానికులు తెలిపారు. ఈ రహదారి వెంట నిత్యం ప్రజలు తిరుగుతూ ఉంటారని తెలిపారు. కంచుమహల్, కొండాపూర్ వెళ్లే గ్రామ ప్రజలు ఈ ఘటనతో భయాందోళనకు గురవుతున్నారన్నారు.ఈ రహదారిలో ప్రయాణించేవారు తరచుగా చిరుతను చూస్తున్నారని, దీంతో వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఆ శివారులో ఉన్న భూములకు వెళ్లడానికి భయపడుతున్నారన్నారు. అటవీ అధికారులు దీనిపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## శ్రమదానం



భిక్కనూరు ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్పి రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు సీఐ సంపత్ కుమార్,ఎస్సై ఆంజనేయులు పర్యవేక్షణలో, సిబ్బంది శనివారం ఉదయం పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఇందులో భాగంగా పిచ్చి మొక్కలను , చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసి, ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా శుభ్రం చేశారు .ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం స్వచ్ఛ పోలీస్ స్టేషన్ గా చేయడం. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ నిధుల విడుదల



భిక్కనూరు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని రైతు వేదికలో పిఎం కిసాన్ వర్చువల్ ప్రోగ్రాం వీక్షించారు .పిఎం కిసాన్ పథకంలో భాగంగా శనివారం 20వ విడత నిధులను ఉత్తరప్రదేశ్లోని వారణాసి లో జరిగిన బహిరంగ సభ నుండి సుమారు 20500 వేల కోట్ల నిధులను 9.7 కోట్ల రైతులకు 2000 చొప్పున నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈఓ వినోద్, బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి , ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ,నర్సారెడ్డి, వసంత్ రెడ్డి, బల్ల బాలింగం, సాయి రెడ్డి, ఊరడి భాస్కర్ , ఎల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీద గోల్డ్ మెడల్ అందుకున్న బాన్సువాడ విద్యార్థిని



బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 02( ప్రజా జ్యోతి) ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీయు పరిధిలోని రుద్రూర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన పాత బాన్సువాడకు చెందిన సోమనగారి వర్షిణి శనివారం హైదరాబాద్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

## తాళం వేసిన రెండు ఇళ్లల్లో చోరీ



బీర్కూర్ ఆగస్టు 02( ప్రజా జ్యోతి) బీర్కూర్ మండల కేంద్రంలో తాళాలు వేసిన రెండు ఇళ్లలో గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. బాధితులు సాయవ్వ, విజయలక్ష్మి ఇళ్లకు తాళాలు వేసి వేరే గ్రామాలకు వెళ్లారు. తాళాలు వేసిన ఇళ్లను గమనించిన దుండగులు దొంగతనానికి పాల్పడే సమయంలో పక్క ఇళ్లకు బయట నుంచి గొల్లాలు పెట్టీ మరీ దొంగతనానికి పాల్పడ్డారన్నారు. సాయవ్వ ఇంట్లో రూ. రెండు వేలు, విజయలక్ష్మి ఇంట్లో రూ. 20 వేలు దొంగతనం జరిగినటట్లు తెలిపారు. దొంగతనానికి పాలు పడ్డవారిని వెంటనే పట్టుకుంటామనీ ఎస్ ఐ రాజశేఖర్ అన్నారు.

## గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యటన



రాజంపేట ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు శనివారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, పలు గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆర్గొండ, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం గ్రామాల్లోని బాధిత కుటుంబాలను ఆయన స్వయంగా పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆర్గొండ పల్లె దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే, ఆ ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో ఉందని గుర్తించి, తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి (డిహెచ్ఓ)కి ఫోన్ ద్వారా సూచించారు. తర్వాత కొండాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద నిర్మించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, అమ్మవారిని దర్శించుకున్నారు. అదే గ్రామం నుంచి ఎల్లారెడ్డిపల్లికి వెళ్లే మార్గంలో నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్ బి బ్రిడ్జిపై పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు బురదమయమైన దారిలో ప్రయాణించాల్సి వస్తోందని, ఈ సమస్యను వెంటనే తీర్చేందుకు కంకర చిప్స్ వేయించాలని సంబంధిత డిఈకి ఆదేశించారు. అనంతరం గుండారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన, ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామస్తుల నుంచి ఫిర్యాదు స్వీకరించారు. త్వరలోనే నిధులు మంజూరు చేసి గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, క్లాస్‌రూమ్‌లలో బెంచీలు, కుర్చీలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గమనించి, అవి త్వరలోనే అందజేస్తామన్నారు. ఈ పర్యటనలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి, యువజన మండల అధ్యక్షులు సల్మాన్, గ్రామాధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎండీఎం కార్మికుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలి : దుబాస్ రాములు

బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) ఎండీఎం కార్మికుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు డిమాండ్ చేశారు. శనివారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన పథకం వర్కర్లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం కార్మికులకు చెల్లించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. పది వేలు గౌరవ వేతనం మనదే చేస్తామని ఎన్నికల హామీలు ఇచ్చి మాట చెప్పారని దుయ్యబట్టారు. శిథిలావస్థలో ఉన్న వంటశాలలను నిర్మించాలని, వంట పాత్రలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బాన్సువాడ డివిజన్ సెక్రెటరీ శంకర్, అంజవ్వ, సుజాత, నాగమణి, లక్ష్మి, నజిమాబి, చియా బేగం, సోఫియా బేగం, మంద శంకర్. సాయిలు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడే పెన్షన్లకు ఆఖరి రోజు

భిక్కనూరు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద డి ఆర్ డి ఓ సురేందర్ పింఛన్ పంపిణీ తీరును పరిశీలించడం జరిగింది.వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లకు ఈరోజు చివరి రోజు కావడంతో తపాలా సిబ్బందిని ఈరోజు పింఛన్ పంపిణీ పూర్తి చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది .ఒకవేళ పూర్తికాని యెడల గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు ఐకెపి సిబ్బంది సహకారంతో పింఛన్ల పంపిణీ పూర్తి చేయవలసిందిగా తెలిపారు.పింఛను దారులతో మాట్లాడుతూ పోస్టల్ సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరారు.రోడ్డుపైన పెన్షన్ల పంపిణీ కారణంగా పెన్షన్ దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సాయిలు, ఏపిఎం సాయిలు, సిసి శ్రీనివాస్, ఎస్ పి ఎం శివాజీ నాయక్ రాథోడ్ పాల్గొనడం జరిగింది.





## రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన

రాజంపేట ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) పొలం బాట కార్యక్రమంలో భాగంగా రాజంపేటలోని ఎస్ఎస్-26 వద్ద శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు విద్యుత్ వినియోగంలో పొదుపు, ప్రమాద నివారణ, భద్రతా చర్యలు, అదనపు లోడుతో ఏర్పడే ఇబ్బందులపై సమగ్రంగా వివరించారు. కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం, విద్యుత్ తీగలు సమీపంలో వ్యవహరించాల్సిన తగిన జాగ్రత్తలు, వ్యవసాయంలో విద్యుత్ వినియోగం సందర్భంలో తీసుకోవాల్సిన భద్రతా ప్రమాణాల గురించి వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, అధికారులతో జరిపిన ప్రశ్నోత్తరాల్లో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజంపేట శాఖ సహాయ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## హరితవనాలను ధ్వంసం చేసిన ఏడుగురిపై కేసు నమోదు



రాజంపేట ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని షేర్ శంకర్ తండాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితవనాల పథకానికి ఆటంకంగా మారే సంఘటన కలకలం రేపుతోంది. ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకం కింద నాటిన మొక్కలను కొందరు గ్రామస్తులు ఉద్దేశపూర్వకంగా పీకేయడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోగురాం గుట్టకు చెందిన కాత్రోత్ రవి, కాత్రోత్ సుభాష్, కాత్రోత్ సూర్యతో పాటు మరో ఐదుగురు %-% మొత్తం ఏడుగురు కలిసి ప్రభుత్వ మొక్కలను పీకడమే కాకుండా, అవి నాటిన అధికారులను బెదిరించడం, వారి మీద దాడికి దిగినట్లు సమాచారం. ఈ ఏడుగురికి రెవెన్యూలో మూడు నుంచి పది ఎకరాల వరకు భూములు ఉండగా, అటవీ భూమిని ఆక్రమించేందుకు కుట్రపూరితంగా ఈ చర్యలకు పాల్పడినట్టు స్థానిక అధికారులు వెల్లడించారు. తండా గ్రామస్తులు ఈ చర్యలను ఖండించినప్పటికీ, జోగురాం గుట్టకు చెందిన ఈ వర్గం అధికారులను పట్టించుకోకుండా మొక్కలను పీకడం కొనసాగించినట్లు తెలిసింది. పర్యావరణ పరిరక్షణకు భరోసా అయిన హరితవనాలపై ఇలా దాడి చేయడం ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలకు వ్యతిరేకమని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై అటవీశాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి నేరం కింద కేసు నమోదు ప్రక్రియ ప్రారంభించారు. సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేసిన అధికారులు, ఈ వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే పనిలో ఉన్నారు.



## ప్రేమ పేరుతో మోసం చేసిన నర్రా సాయిలును వెంటనే అరెస్ట్ చేయాలి

**ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ మాదిగ**

బీర్కూర్ ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో మోసం చేసిన అదే గ్రామానికి చెందిన నర్రా సాయిలు అనే నాయకున్ని వెంటనే అరెస్ట్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీయస్) కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంతని సామ్యేల్ డిమాండ్ చేశారు. బీర్కూర్ మండల కేంద్రంలోని యువతి ఇంటికి శనివారం వెళ్లి ఆమెకు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువతి తెలిసీ తెలియని వయసులో అంటే కేవలం పదిహేను, పదహారు ఏళ్ల వయసులో ప్రేమ పేరుతో మోసం చేసి, పదహారు ఏళ్ల తరువాత ఒక బాబు ఉండగా వదిలించుకోవాలని చూస్తున్న ఆ మూర్ఖుడిని వదిలేది లేదన్నారు. బాధితురాలిని కులం పేరుతో దూశించి పది రోజులైనా వారిపై తీసుకోకపోవడం అన్యాయమని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన నలుగురిని వెంటనే అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించాలని అయన డిమాండ్ చేశారు. యువతికి న్యాయం జరిగే వరకు ఎంఆర్పీయస్ ఆమెకు అండగా ఉండి, పోరాటం చేస్తుందని అయన పేర్కొన్నారు. నర్రా సాయిలుపై కేవలం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, గృహ హింస కేసు మాత్రమే నమోదయ్యాయని, అదనంగా ఫోక్సో కేసు, హత్యాయత్నం కేసులు సైతం నమోదు చేయాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీయస్ నాయకులు పెద్దారం గంగారాం, మెక్క శివరాజ్, బొజ్జ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన యువకుడి మృతి



గాంధారి ఆగస్టు 2(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని మహాదేవ్ పల్లి గ్రామానికి చెందిన భాస్కరరావు తండ్రి చందర్ రావు (35) యువకుడు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ శనివారం రోజు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భాస్కరరావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మాదిగ సేవా సమితి ఆర్థిక సహాయం అందజేత

గంగని శ్రీనివాస్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) కామారెడ్డి టేక్రియల్ గ్రామంలో రాయల్ శ్రీనివాస్ అంత్యక్రియలకు మాదిగ సేవ సమితి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే కృష్ణాజివాడి గ్రామంలో బందుల పెద గంగయ్య అంతక్రియలకు వాళ్ల కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చిట్యాపురం శంకర్,శగా నవీన్, మరుపల్లి అరుణ్ కుమార్, గంగని రాజేందర్, శివ్వ శ్రీకాంత్, వెల్దండ జగన్, పాల్గొనడం జరిగింది.



## ఘనంగా బంజారా తీజ్ ఉత్సవాలు, నాయకులకు సన్మానం



గాంధారి ఆగష్టు 2(ప్రజాజ్యోతి) నిజామాబాద్ నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో శనివారం బంజారా తీజ్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా, బంజారా సమాజానికి విశిష్ట సేవలు అందించిన పెద్దలను ఘనంగా సన్మానించారు. తీజ్ మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పౌర దేవి పీఠాధిపతి శ్రీ బాబు సింగ్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, బంజారా సమాజ అభివృద్ధికి, సంస్కృతి పరిరక్షణకు పాటుపడిన బాధవత్ చత్రు, బాధవత్ రాములు, మరియు బాధవత్ పరుశురాలను శ్రీ బాబు సింగ్ మహారాజ్ మరియు తీజ్ మండలి బృందం శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. బంజారా సంప్రదాయాలను మరియు సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా పాత కలెక్టరేట్ మైదానంలో జరుగుతున్న ఈ తీజ్ ఉత్సవాలు బంజారాల ఐక్యతకు, వారి సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని బంజారా నాయకులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ పూజలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు సత్యం, లచ్చిరాం, డాక్టర్ మోతిలాల్ నాయక్, బిలోజి నాయక్, శంకర్ నాయక్, ఛత్రు నాయక్, రాములు నాయక్ లతో పాటు పెద్ద సంఖ్యలో బంజారా సోదర సోదరీమణులు, యువతీ యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 2 నిజాంసాగర్ మండలం కేంద్రంలోని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ వివిధ గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 2. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు నూతన రేషన్ కార్డ్స్ పంపిణీ అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డ్స్ పంపిణీ అందచేయడం జరిగింది. తాడ్కోల్ గ్రామంలో ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే ఆయుధమే ఈ రేషన్ కార్డు అని అన్నారు.ఇది కేవలం ప్రభుత్వ పథకాల్లో ఒకటిగా కాకుండా, జీవితంలో భరోసా కలిగించే సాధనగా మారుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందన్నారు. అదేవిధంగా బాన్సువాడ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సహకారంతో స్థానిక నాయకుల సమక్షంలో కూడా అర్హులకు నూతన రేషన్ కార్డ్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు రేషన్ సరఫరా సేవలతో పాటు ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధిని కూడా పొందగలుగుతారని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలో ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందే వరకు మా పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏ ఒక్కరు అధైర్య పడవద్దని, అర్హుడైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ప్రభుత్వం అందజేస్తుందని, ఇది ఒక నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులను అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ ఇన్నేళ్లు కష్టాల్లో గడిచిన మా జీవితాల్లో వెలుగు వచ్చిందంటూ ప్రభుత్వానికి, నాయకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,సొసైటీ చైర్మన్ గంగారాం రమేష్ హనుమాన్లు అంజయ్య మేక రాంరెడ్డి రాజు లక్ష్మా గౌడ్ సాయిలు సరిగళ్ల హనుమాన్లు పాల్గొన్నారు.







## వర్షాల కోసం 21 హనుమాన్ మందిరాలకు శోభయాత్ర

నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 2 నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్, వెల్గనూర్ గ్రామస్తులు శ్రావణ మాస మొదటి శనివారం పురస్కరించుకొని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 21 హనుమాన్ మందిరాలకు బైకలపై శోభాయాత్ర నిర్వహించారు. ముందుగా గ్రామ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఇరవై ఒక్క హనుమాన్ మందిరాలకు నెత్తిన కలశం ముంతతో చేరుకొని ఆలయాలలో ప్రత్యేక పూజలు, భజనలను చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినాదాలతో శోభయాత్రను కొనసాగించారు.

## ఆకుల మహేందర్‌కు ఘన సన్మానం



సదాశివనగర్ ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన ఆకుల మహేందర్ సానిటరీ సూపరింటెండెంట్ గా పని చేస్తున్నప్పటికీ, తన స్వగ్రామమైన అడ్లూర్ ఎల్లారెడ్డి అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. పదవి విరమణ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అడ్లూర్ ఎల్లారెడ్డి జెడ్పి హైస్కూల్ మరియు ప్రైమరీ పాఠశాలల్లో చదివిన ఆయన, అదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థిగా, తాను అందుకున్న విద్యకు కృతజ్ఞతగా మళ్లీ తన గ్రామానికి సేవ చేస్తుండటం అభినందనీయం అన్నారు. ఇటీవల ఆయన చొరవతో రోటరీ క్లబ్ ద్వారా మొత్తం 90 పాఠశాల డెస్కులు పాఠశాలకు అందించబడ్డాయి. విద్యార్థులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉండే ఏర్పాటు. అదేవిధంగా, ఆయన పాఠశాలలో టాయిలెట్లు నిర్మించేందుకు సహాయం చేస్తానని హామీ ఇవ్వడం గమనార్హం. మహేందర్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, జీవితంలో ఎదిగిన వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని, పట్టుదలతో చదివి ముందుకు రావాలి" అని సూచించారు. గ్రామస్తులు, విద్యార్థులు ఆయన సేవా దృక్పథాన్ని సంతోషంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విడిసి కమిటీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## వీర హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు

గాంధారి ఆగస్టు 2(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో శనివారం రోజు వీర హనుమాన్ మందిరంలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాలు బాగా సకాలంలో కురవాలని పంట మంచిగా పండాలని దేవుని ప్రార్థించారు. అనంతరం గుర్రంపై శ్రీరామ ఆంజనేయ స్వామి మందిరం వరకు ఉత్సవ విగ్రహాలను భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలోని రెండవ శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి

**నూతన సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి**

**ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన ఎస్పీ రాజేష్ చంద్ర**



ఎల్లారెడ్డి ఆగస్టు - 2(ప్రజా జ్యోతి) నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేష్ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.శనివారం వార్షిక తనిఖీలో భాగంగా ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.అనంతరం పోలీసులు ఎస్పీకి గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకొని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చు నని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల కోసమే పోలీసులు పనిచేస్తున్నారని చెప్పారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 15 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, సిబ్బందికి ఏమన్నా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు.పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ స్టేషన్కు వస్తే అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకు వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని సూచించారు.పోలీస్ స్టేషన్ లో పెండింగ్ ఫైల్స్ ను తనిఖీ నిర్వహించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. ప్రతిరోజు జీడి ఎంట్రీ, సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సీసీ కెమెరాల పై అవగాహన కల్పించి, ప్రతి గ్రామలలో, దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, అలాగే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. సాయంత్రం వేళలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజారెడ్డి, ఎస్సై బొజ్జ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ఎవరిని నమ్మవద్దు

**ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 02.(ప్రజాజ్యోతి) సోషల్ మీడియా వేదికగా అమాయకులను లక్ష్యంగా చేసుకొని వారి వద్ద నుండి భారీగా డబ్బులు దోచుకుంటున్న రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి 9 కేసులను చేదించినట్లు జిల్లా ఎస్పీ ఎం, రాజేష్ చంద్ర అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా యాప్లను ఉపయోగించి అమాయకులను మోసపూరితంగా వలలో వేసి, బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాను అరెస్టు చేసి మొత్తం తొమ్మిది కేసులను చే దించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర తెలిపారు ఈ సందర్భంగా. ఒక బాధితుని నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు మొదటి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కొంతమంది వ్యక్తులు ఒక గ్రూపుగా ఏర్పడి సోషల్ మీడియా యాప్ లా ద్వారా అమాయకులను పరిచయం చేసుకొని కామారెడ్డి పట్టణంలోని మేఘా కార్ షెడ్ వద్దకు పిలిపించి అక్కడ ఫోటోలు తీసి, వాటిని అసభ్యకరంగా మార్చి కుటుంబ సభ్యులకు స్నేహితులకు, సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద నుండి ఫోన్ పే ద్వారా బలవంతంగా డబ్బులు వసులు చేస్తున్నట్లుగా తెలిసిందన్నారు. ఈ కేసు నమోదుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్న కొంతమంది బాధితులు ఇదేవిధముగా మోసపోయినట్లు ఫిర్యాదులు ఇవ్వగా ప్రస్తుతం 9 కేసులు నమోదు అయినట్లు తెలిపారు కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 6 కేసులు, తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో 02, నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 01, కేసు నమోదు అయినట్లు




తెలిపారు. జిల్లా ఎస్పీ సూచనలతో ఐపీఎస్ , ఏ ఎస్ పి ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి బాధితుల వద్ద నుండి ఫోన్ పే డేటాను సేకరించి నెంబర్లు పరిశీలించి సి డి ఆర్ లో అనాలిసిస్ చేసి ఇట్టి నేరాలు చేసిన నేరస్తులను గుర్తించడం జరిగిందన్నారు. అట్టి వ్యక్తుల కోసం గాలించగా శనివారం ఉదయం రైల్వే స్టేషన్ లో ఉన్నారని సమాచారంతో గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో చాక చాక్యముగా వ్యవహరించిన కామారెడ్డి పట్టణ ఎస్ హెచ్ ఓ నరహరి, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎండి ఉస్మాన్, కామారెడ్డి పట్టణ ఎస్ఐలు నరేష్, వినయ్ సాగర్, శ్రీరామ్, బాల్ రెడ్డి, రాజారామ్, సి సి ఎస్ సిబ్బంది మైసయ్య, రవి, కామారెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బంది కమలాకర్, నరేష్, రాజు నాయక్, భాస్కర్, రమేష్, రవి, నవీన్, అనిల్, ప్రవీణు లను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**మాచపూర్ గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



ఎల్లారెడ్డి ఆగస్టు- 2 (ప్రజా జ్యోతి) ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండలంలోని మాచపూర్ గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు.అంతేగాకుండా గ్రామాల్లో ఎటువంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా, ఏదైనా నేరం జరిగితే దోషులను, నిందితులను గుర్తించేందుకు వీలుంటుందన్నారు. నేర పరిశోదనలో పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో, దుకాణాల్లో, కాలనీల్లో ఇండ్ల వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అనంతరం సీసీ కెమరాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు, సీఐ రాజారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్, నాగిరెడ్డిపేట్, లింగంపేట్ ఎస్సైలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 02 అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు చేపటుతునట్లు సూపర్ వెజర్ పద్మావతి తెలిపారు.పిట్లం మండలములోని చిన్న కొడపగల్ సెక్టార్ లోని కిష్టాపూర్ లో సూపర్ వేజర్ పద్మావతి, ధర్మారంలో మహానంద, శకుంతల అల్లాపూర్ లో సావిత్రి అంగన్వాడి టీచర్ల అధ్వర్యంలో తల్లి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.కిస్టాపూర్ లో సూపర్ వెజార్ పద్మావతి మాట్లాడుతూ...బిడ్డ పుట్టగానే అరగంట లోపు ఇచ్చే పాలను ముర్రు పాలు అంటారు.ఈ పాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచి, బిడ్డకు అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయాని తెలిపారు.బిడ్డ మనుగడకు,అదివృదికి దోహద పడుతాయి అన్నారు. మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లి పాలు మాత్రమే అందించలని సూచించారు. 2 సంవత్సరాల తరవాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాలు అందించాలి.తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన పిల్లలకు విలువైన పోషకాలు అందుతాయని అన్నారు. పిల్లలకే కాకుండా, తల్లికి కూడా అన్ని రకాలుగా మంచిదని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుశీల, సావిత్రి,మహానంద,శకుంతల, ఏ ఎన్ ఏంలు వేంకటలక్ష్మి, ముజియిదా గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం...



నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 2 తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని సిడిపిఓ సౌభాగ్య అన్నారు. శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని సింగీతం గ్రామంలో తల్లిపాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారమని చెప్పారు. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంత ప్రాముఖ్యతతో వివరించారు. ఈ విషయంలో తల్లులు ఎలాంటి నిర్లక్ష్యం చెయ్యవద్దన్నారు. గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్, గర్భిణీలు పాల్గొన్నారు

# అసెంబ్లీ ఉప సభాపతిని కలిసిన బంజారా యువ నాయకుడు



ఎల్లారెడ్డి ఆగస్టు- 2(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఉప సభాపతి డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల తండాకు చెందిన యువ నాయకుడు ప్రేమ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని బంజారా భవన్ లో బంజారా అర్చకుల సంఘం నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు సందర్భంగా నిర్వహించిన సమావేశానికి రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా బంజారా ప్రేమ్ కుమార్ కు గిరిజన తండాలో ఏదైనా సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. లిఅనంతరం బంజారా ప్రేమ్ కుమార్ ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంజారా నేత రవీందర్ నాయక్, తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షురాలు వెన్నెల గద్దర్, తదితరులు పాల్గొన్నారు.

# రక్షా బంధన్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

ఎల్లారెడ్డి ఆగస్టు-2 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, పోలీస్ అధికారులకు, ప్రభుత్వ సేవకులకు రాఖీ కట్టిన జయ దీదీ ఆహ్వానంపై రక్షా బంధన్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా మాకు కట్నం క్రింద ఉన్న చెడు అలవాట్లను విడిచిపెట్టాలని మీరు ప్రామిస్ చేయాలి, అంటూ ప్రతిజ్ఞ చేయించడమైందని ఆమె పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు ఈ సందేశాన్ని గమనించి, సమాజంలో మంచి మార్పు కోసం తాము కూడా రాఖీ కట్టి కోరుకోవాలని ఆమె సూచించారు.



# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- చాకచక్యంగా కేసును చేదించిన పోలీసులు**

**- అభినందించిన ఎస్పీ**



కామారెడ్డి ప్రతినిధి జులై 02. (ప్రజాజ్యోతి) రాబరీ మరియు దొంగతనాలకు పాల్పడిన అయిదుగురు అంతరాష్ట్ర దొంగల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు ఈనెల 25 న భిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామ శివారు లోగల రెడీమిక్స్ దగ్గర జరిగిన రాబరీకి సంబంధించి క్రైమ్ నం. 263/2025 యూఎస్ 310(2), 313, 324(4),317(2) బిఎన్ఎస్, కింద భిక్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. ఈనెల 27 న తలమడ్ల గ్రామం శివార్లో ఎడార్స్ ఫాన్స్ కంపెనీ లో దొంగతనానికి సంబందించిన క్రైమ్ నం 112/2025 331(4), 305(ఎ) బి.ఎన్.ఎస్ భిక్నూర్ పోలీస్ స్టేషన్ లో నమోదయింది. తదుపరి విచారణను పురోగమింపజేసిన భిక్నూర్ పోలీసు అధికారులు బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాలని పరిశీలించి పలు మూలధన ఆధారాలను సేకరించారు.అవి

1. తేదీ 25.07.2025 న రాత్రి, బాధితులు గుర్తు తెలియని నిందితులు రెడీమిక్స్ కంపెనీ లోకి చొరబడి ఇద్దరు వాచ్ మాన్ లను బెదిరించి ఒకవ్యక్తి నుండి సెల్ ఫోన్ కంపెనీ లోనే ఐరన్ ఆర్వోడిఎస్ 11,000/- విలువైన వస్తువులు అపహరించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తేదీ 27 న రాత్రి, బాధితుడు జెన్ హెడ్స్ ఫోన్స్ కంపెనీ లో గుర్తు తెలియని నిందితులు చొరబడి 15,00,000/- విలువైన వస్తువులు అపహరించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి ఎ ఎస్పి బి.చైతన్యారెడ్డి పర్యవేక్షణలో భిక్నూర్ సీఐ ,సిసిఎస్ ఇన్స్పెక్టర్, భిక్నూర్ ఎస్ఐ సిబ్బంది తో ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించగా, కేసుకు సంబంధించి భిక్నూర్ టోల్ గేట్ వద్ద ఒకరిని, మరియు కామారెడ్డిలో నలుగురుని హైదరాబాద్ లో ఒకరిని మొత్తం ఆరుగురుని అనుమానితులుగా నిందితులను అదుపులోకి తీసుకొని, వారు ఇచ్చిన వివరాల ప్రకారం నేరం ఒప్పుకోలు ఆధారంగా, దొంగిలించి హైదరాబాద్ లో దాచి ఉంచిన మొత్తం సొత్తును స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి వ్యక్తులు పై రెండు కేసులతో పాటు కొన్ని రోజుల క్రితం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగతనాల కి పాల్పడిన ఇంకా 4 నేరాలకు సంబంధించిన వాటిని కూడా ఒప్పుకున్నారు. మరియు అట్టి కేసులకి సంబంధించిన పూర్తి దొంగతనం సొత్తును కూడ స్వాధీన పరుచుకున్నారు. అరెస్టు అయిన నిందితుల వివరాలు ఏ వన్ ,తానే అలీ(37) వృత్తి ఐస్క్రీమ్ తయారీదారుడు, కార్మికుడు, ప్రస్తుతం నివాసం 9-5-1/ఎ/20/1/1, గోల్కొండ బీరమతి బరదరి రోడ్,

ఇబ్రహీం బాగ్, జెకె ఫంక్షన్ హాల్ దగ్గర, గోల్కొండ ఇబ్రహీం బాగ్ లైన్స్, హైదరాబాద్, తెలంగాణా సంబంధిత స్వస్థలం నేటివ్ ప్లేస్ బాలక్ గ్రామం, మషాసులాపూర్, పితాన్పూర్ పోస్టు, హర్పాల్పూర్, జిల్లా హర్దోయ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం తాత్కాలికంగా నివాసం ఆదర్శ నగర్, కామారెడ్డి జిల్లా, ఎ2 బిర్జేష్ అలీ, ఔసాన్ అలీ( 35) వృత్తి ఐస్క్రీమ్, తయారీదారుడు, కార్మికుడు, ప్రస్తుత నివాసం: హౌస్ నెం. 9-5-1/ఎ/46, ఇబ్రహీం బాగ్, గోల్కొండ,

హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం సంబంధిత స్వస్థలం నేటివ్ ప్లేస్ బాలక్ గ్రామం, మషాసులాపూర్, పితాన్పూర్ పోస్టు, హర్పాల్పూర్, జిల్లా హర్దోయ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం తాత్కాలిక నివాసం ఇంద్రా నగర్, కామారెడ్డి జిల్లా, ఏ ఎ 3 సల్మాన్( 23)వృత్తి ఐస్క్రీమ్ తయారీదారుడు, కులం ముస్లిం, స్థిర నివాసం మంసులాపూర్, పోస్ట్ పితాన్పూర్, నగ్రియా, హర్పాల్పూర్, జిల్లా: హర్దోయ్,

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం 241402 ప్రస్తుతం తాత్కాలిక నివాసం ఇంద్రా నగర్, కామారెడ్డి జిల్లా, ఎ 4 మొహమ్మద్ సమీర్,ఇస్లాక్ అలీ(33)వృత్తి ఐస్క్రీమ్, తయారీదారుడు, స్థిర నివాసం బాలక్ గ్రామం, మషాసులాపూర్, పితాన్పూర్ పోస్టు, హర్పాల్పూర్, జిల్లా: హర్దోయ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం తాత్కాలిక నివాసం ఇంద్రా నగర్, కామారెడ్డి జిల్లా, సిసిఎల్ చాంద్ బాబు,ఉజ్జేష్ అలీ(17) కులం ముస్లిం, వృత్తి బైక్ మెకానిక్, స్థిర నివాసం మంసులాపూర్, జిల్లా హర్దోయ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుతం తాత్కాలిక నివాసం ఆదర్శ నగర్, కామారెడ్డి జిల్లా

ఎ 6 హసన్ ఖాన్,ఫిరోజ్ ఖాన్,(21) కులం ముస్లిం, వృత్తి స్క్రాప్ వ్యాపారం, ప్రస్తుత నివాసం: బ్ర.నెం. 1-4-877/56, భోలాక్పూర్, గుల్షన్నగర్, ఇంద్రా నగర్, సమీపంలో, ముషీరాబాద్, వాసులుగా నిర్ధారించి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్టు సమాచారం.స్వాధీనం చేసుకున్న ఆస్తి వివరాలు స్టోలెన్ ప్రాపర్టీ సి ఆర్, వివో వైలెట్ కలర్ స్మార్ట్ ఫోన్,ఇతరత్రా మెటీరియల్ సుమారు

6000/- హెూటల్ వాల్యూ 11,000/- క్రైమ్ నెంబర్ 263/2025 309(4), 324(4), 317(2) బిఎన్ఎస్ పోలీస్ స్టేషన్ బిక్నూర్ దొంగతనం చేయటానికి ఉపయోగించిన ఆటో మరియు ఫోన్ ల వివరాలు తో ఇట్టి కేసును ఛేదించిన విచారణాధికారి భిక్నూర్ సీఐ ఏం. సంపత్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఎన్. శ్రీనివాస్, కామారెడ్డి రూరల్ సిఐ ఎస్ .రామన్, భిక్నూర్ ఎస్ఐ,డి. ఆంజనేయులు, సిసిఎస్ ఎస్ఐ , ఎండి. ఉస్మాన్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, మరియు సిబ్బంది, ఏఎస్ఐ వెంకట్రావ్, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ కిషన్, రాజావీరు, సిసిఎస్ కానిస్టేబుల్ గణపతి, మైసయ్య, స్వామి, రాజేంద్రకుమార్, రవి, భిక్నూర్ సిబ్బంది రజనీకాంత్, రాములు, కిషన్ గౌడ్, గడ్డం నరేష్, రాజేంద్రప్రసాద్, సంజీవ్ కుమార్, తిరుమల లక్ష్మీకాంత్, మేకల నరేష్, లను మరియు వారి బృందాన్ని కామారెడ్డి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజలకి మనవి ఎవైనా అనుమానిత వ్యక్తులు కనిపించినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కి సమాచారం ఇవ్వగలరు. అని తెలిపారు.

## ఎల్లారెడ్డిపల్లి గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఇందల్వాయిమండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో గల అంగన్వాడి కేంద్రాలను, సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది హాజరును పేస్ రికగ్నేషన్ విధానం ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా చేపడుతున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల ప్రవేశాలు, హాజరవుతున్న వారి సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఇంకనూ ఏమైనా వసతులు అవసరం ఉన్నాయా అని ప్రధానోపాధ్యాయులను అడిగారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఎరువుల గిడ్డంగులలో అందుబాటులో ఉన్న నిల్వలు స్టాక్ రిజిస్టర్ లోని వివరాలకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వెంటదివెంట ఇండెంట్ పెట్టి ఎరువుల నిల్వలను తెప్పించుకోవాలని సొసైటీల కార్యదర్శులను ఆదేశించారు. ఎరువుల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను ప్రతి చోటా తప్పనిసరిగా ప్రదర్శించాలని, శాశ్వత ప్రాతిపదికన బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నందున, ఎక్కడ కూడా ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రణాళికాబద్ధంగా పంపిణీ జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎల్లారెడ్డిపల్లిలో ఒకే ప్రాంగణంలో మూడు అంగన్వాడి కేంద్రాలు కొనసాగుతుండడాన్ని గమనించిన కలెక్టర్, ఎందుకు ఒకేచోట నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. గదులు ఒకేచోట అందుబాటులో ఉన్నందున ఒకే ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని స్థానిక అధికారులు తెలిపారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ రజితను ఆదేశించారు. కాగా, ఎల్లారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు



## ఘనంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదినం

**జనరల్ నాలెడ్జి పుస్తకాలు పంపిణి చేసిన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్**



రెంజల్, ఆగష్టు 02(ప్రజాజ్యోతి ): రెంజల్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రేంజల్ గ్రామంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంచి పెట్టి, విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఫోన్లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం చౌరస్తాలో కేక్ కట్ చేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పాల్గొని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిదోద్దిన్,సురేందర్ గౌడ్, సాయి రెడ్డి, ధనుంజయ్, సాయిబాబా గౌడ్,రాములు,అంజయ్య, నితిన్, హాజీ ఖాన్,బాబు, రాజు,రవి,కార్తీక్, కిరణ్, శ్రీకాంత్, నర్సన్న,కుద్దుస్, బాబూనాయక్,గణేష్,శ్రీనివాస్,ఇందిరా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు దొరికారు

ఎడపల్లి ఆగస్ట్ 02 (ప్రజాజ్యోతి) ఒకే రాత్రిలో ఐదు ఆలయాల్లో దొంగతనానికి పాల్పడ్డ దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని తానకలాన్ గ్రామంలో బుధవారం రాత్రి పలు ఆలయాల్లో దొంగతనం చేసిన దొంగలను ఎడపల్లి పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపిన వివరాల ప్రకారం ఒకరు రెంజల్ మండలం దండిగుట్ట గ్రామానికి చెందిన పండగ రమేష్ మరొకరు నవీపేట్ మండలం బినోల గ్రామానికి చెందిన కుతాడి ప్రశాంత్ లు ఆలయాల దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు.వారి వద్ద నుండి అరగ్రాము బంగారం పూస్తే, ఒక గ్రాము వెండి మెట్టెలు, నగదు 930 రూపాయలను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇద్దరిని రిమాండు కు తరలించినట్లు పేర్కొన్నారు.

## ప్రశాంత్ విగ్రహాన్ని ఆవిష్కరణ

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండలంలోని చంద్రాయన్ పల్లిగ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం ఆర్మీ జవాన్ అనారోగ్యంతో మృతి చెందడంతో తెలంగాణ ఆర్మీ అసోసియేషన్ ద్వారా విగ్రహాన్ని ఆవిష్కరించారు గ్రామస్తులు పెద్దలు ప్రతి ఒక్కరు సహకరించి చెవుల ప్రశాంతి ఒక విగ్రహాన్ని ఊర్లో పెట్టడానికి అనుమతులే కాకుండా ప్రతిదీ సహకరించినందుకు గ్రామస్తులకు కుటుంబ సభ్యులకు గ్రామ పెద్ద మనుషులకు అందరికీ కుటుంబం ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాస్ మురళి కుమ్మరి గంగాధర్ రాజన్న నీ రెడీ గంగాధర్ అశోక్ కిషన్ సుమన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

